A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 163 శనివారం 13 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

# టిడిపిలోకి కిల్లి కృపారాణి.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 12 : మాజీ మంత్రి కిల్లి కృపారాణికి సీఎం జగన్ షాక్ ఇచ్చారు. ఆమె ఆశిస్తున్న శ్రీకాకుళం ఎంపీ స్థానాన్ని వేరొకరికి కట్టబెట్టారు.అటు టెక్కలి అసెంబ్లీ సీటు ఇస్తారని ప్రచారం జరిగినా.. అది కూడా కేటాయించలేదు. దీంతో ఆమె తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ మారేందుకు దాదాపు డిసైడ్ అయినట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆమె ఒక వెలుగు వెలిగారు. ఎంపీగా ఎన్నికైన తొలిసారి కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కానీ వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆమె ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయి. ఇప్పుడు తనను కనీస పరిగణలోకి తీసుకోకపోవడంతో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు.



2003లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో కృపారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2004 ఎన్నికల్లో శ్రీకాకుళం పార్లమెంటు స్థానం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది. కానీ ఆ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. ఎర్రం నాయుడు గెలిచారు. 2009 ఎన్నికల్లో రెండోసారి ఆమె మరోసారి లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేశారు. అదే ఎర్రంనాయుడు పై గెలుపొందారు. యూపీఏ ప్రభుత్వంలో సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగానే మూడోసారి పోటీ చేసి ఓడిపోయారు.

2019 ఎన్నికలకు ముందు కృపారాణి వైసీపీలో చేరారు. అప్పటికే సీట్ల సర్దుబాటు పూర్తి కావడంతో.. పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తానని జగన్ హామీ ఇచ్చారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కృపారాణికి రక్తహస్తమే ఎదురైంది. రాజ్యసభ, ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన సమయంలో కృపారాణి పేరు తెరపైకి వచ్చేది. కానీ ఒక్క పదవి కూడా తలుపు తట్టలేదు. దీనికి ధర్మాన ప్రసాద రావే కారణమని కృపారాణి ఆరోపించేవారు. సాధారణ ఎన్నికల్లో తన పేరును ప్రతిపాదనలోకి తీసుకుంటారని.. అంతవరకు ఓపిక పట్టాలని భావించారు. కానీ శ్రీకాకుళం ఎంపీ స్థానాన్ని పేరాడ తిలక్ కు, టెక్కలి అసెంబ్లీ సీటును దువ్వాడ శ్రీనివాస్ కు కేటాయించడంతో కృపారాణికి చుక్కెదురు అయ్యింది. ఆమె ఆశలు నీరుగారిపోయాయి. అందుకే ప్రత్యామ్నాయం వైపు ఆమె చూస్తున్నారు.

కృపారాణి తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో ఓసారి సీఎం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆమెకు అవమానం ఎదురైంది. సీఎంను కలిసేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దాని వెనుక ధర్మాన ప్రసాదరావు ఆదేశాలు ఉన్నాయని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. కన్నీటి పర్యాంతమయ్యారు. దీంతో ఆమె పార్టీ మారడం ఖాయమని అప్పట్లో ప్రచారం జరిగింది. తెలుగుదేశం నేతలకు టచ్ లోకి వెళ్లినట్లు టాక్ నడిచింది. కానీ వైసిపి తనకు టికెట్ కేటాయిస్తుందని ఆమె నమ్మారు. కానీ ఆ ఛాన్స్ దక్కలేదు. అందుకే ఆమె టిడిపిలో చేరేందుకు దాదాపు సిద్ధమైనట్లు సమాచారం. చంద్రబాబు నుంచి భరోసా లభిస్తే ఆమె సైకిల్ ఎక్కడం ఖాయంగా తెలుస్తోంది. వైసిపి పై గట్టి రివెంజ్ తీర్చుకోవాలని ఆమె భావిస్తున్నట్లు సమాచారం

# వై నాట్ 175 సీఎం జగన్.. ఈక్వేషన్లు మారుతున్నాయా.?



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 12:

రెండు నెలల్లో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు అధికార వైపీపీ సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 50 అసెంబ్లీ, 9 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు.ప్రస్తుతం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో నాలుగో జాబితాపైనా కసరత్తు జరుగుతోంది. సామాజిక సమీకరణాలను పాటిస్తూ.. సర్వేల ఆధారంగా విజయావకాశాలున్న అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు పార్టీ పెద్దలు. మార్పులు %--% చేర్పుల్లో స్వల్ప అసంతృప్తులు ఉన్నా.. వారికి నచ్చజెప్పే బాధ్యతలను కూడా కోఆర్డినేటర్లకు అప్పగించారు సీఎం. మెజార్టీ నేతలు అధిష్టానం సూచనలకు అనుగుణంగా పోటీ చేస్తామంటున్నారు. అభ్యర్థుల ఎంపికలో కుల, స్థానిక సమీకరణాలపై దృష్టిపెట్టారు సీఎం జగన్. ప్రకటించిన 9 ఎంపీ సీట్లలో ఆరు బీసీలకు ఇవ్వడం ద్వారా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. రాయలసీమలో ప్రకటించిన కర్నూలు, అనంతపురం, హిందూపురంలో బీసీలకు చోటిచ్చారు. ఇక కొస్తాలోనూ ఏలూరు, శ్రీకాకుళం సీటు ఇవ్వడం ద్వారా బీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అన్నింటికి మించి చాలాకాలంగా నాన్‌లోకల్ ముద్ర ఉన్న విశాఖపట్నం ఎంపీ సీటును ఉత్తరాంధ్ర సీనియర్ నేత బొత్స సతీమణి ఝాన్సీకి కేటాయించారు. లోకల్ తో పాటు.. బీసీ కోణంలో ఆమెకు అవకాశం ఇచ్చారు. కుటుంబం కాకుండా మెరిట్ ప్రకారమే సీటు కేటాయించామంటోంది వైసీపీ. జనబల, ప్రజాభిప్రాయం, సామాజిక న్యాయం అంశాలను పరిగణలోకి తీసుకుని పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తోంది. గతంలో అగ్రవర్ణాలు ప్రాతినిధ్యం వహించిన ఎమ్మిగనూరు వంటి సీట్లు కూడా బీసీలకు ఇవ్వడం ద్వారా వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు ఆయా వర్గాలను ఆకట్టుకుంటాయా? క్యాస్ట్ ఈక్వేషప్ విజయతీరాలకు చేరుస్తుందా?

# పాఠ్య ప్రణాళికలో ఫ్యూచర్ స్కిల్స్ అంశం

**ఫైనాన్షియల్ లిటరసీలోనూ అవగాహన**

**విద్యాశాకపై సమీక్షలో సిఎం జగన్ సూచన**

అమరావతి,జనవరి12 :

ఫ్యూచర్ స్కిల్స్ అంశాన్ని పాఠ్య ప్రణాళికలో పొందుపరిచే కార్యక్రమాన్నీ త్వరగా పూర్తిచేయాలని సీఎం జగన్ అన్నారు. దీనిలో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలనన్నారు. దీనివల్ల ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఏర్పడుతుందని సీఎం అన్నారు. 8వ తరగతి నుంచి ఒక స్జబెక్టుగా ఫ్యూచర్ స్కిల్స్ బోధించేందుకు చర్యలు తీసుకున్నా మన్న అధికారులు. ఇప్పటికే ఒక సెమిస్టర్‌కు సంబంధించి సిలబస్ రూపొందించామని అధికారులు వెల్లడించారు. విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. ఐబీ విద్యా బోధనపై సీఎం సమీక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐబీ బోధనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యాశాఖలో టీచర్ల సహా సిబ్బంది, అధికారులకు ఐబీ ప్రతినిధులు శిక్షణ ఇవ్వనున్నారు. టీచర్లు, ఎంఈఓలు, డీఈఓలు సహా సిబ్బంది శిక్షణ పొందనున్నారు. 2025?26 విద్యా సంవత్సరం నుంచి ఐబీ విద్యా బోధన ఒకటో తరగతితో ప్రారంభం కానుంది. ఐబీ.. జాయింట్ సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్‌లో ముందడగుపై సీఎం సమీక్ష జరిపారు. ప్రతి మూడు పాఠశాలలకు ఫ్యూచర్ స్కిల్స్‌పై ఒక నిపుణుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు.. ఇప్పటికే 2066 మంది ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్‌లను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో గుర్తించామని వెల్లడించారు. వారికి గౌరవవేతనం చెల్లిస్తున్నామని అధికారులు తెలిపారు.



# తెలుగుదేశం అభ్యర్థుల్లో భయం..!!


ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 12:

ఎన్నికలు సమీపిస్తున్నాయి. పార్టీలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. ముఖ్యంగా అధికార వైసిపి దూకుడు మీద ఉంది. ఇప్పటివరకు 53 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది.మరో 30 మందిని మార్చేందుకు కసరత్తు చేస్తోంది. అటు ఎంపీ అభ్యర్థుల మార్పు కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు మూడు జాబితాలు విడుదలయ్యాయి. మలి విడత జాబితా రానున్నట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే వైసిపి వేగంగా అడుగులు వేస్తుండగా.. తెలుగుదేశం పార్టీ నుంచి ఆ స్థాయిలో ప్రకటన రావడం లేదు. అభ్యర్థులు ఖరారు కావడం లేదు. జనసేనతో పొత్తులో ఉండడం ఒక కారణమైతే.. బిజెపి కలిసి వస్తుందని ఎదురుచూపు మరో కారణం.తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తుంది? ఇస్తే ఎక్కడిస్తుంది? జనసేన ఎన్ని స్థానాలు అడుగుతుంది? ఆ పార్టీకి బలమైన నియోజకవర్గాలు ఎన్ని? పొత్తులో భాగంగా టిడిపి వదులుకోవలసిన స్థానాలు ఎన్ని? కొత్తగా బిజెపి కూటమిలో చేరితే ఎక్కడ సర్దుబాటు చేస్తారు? నగర ప్రాంతాల్లోనా? గ్రామీణ నియోజకవర్గాలా? ఇప్పుడు ఏ ఇద్దరు టిడిపి నాయకులు కలిసినా ఇదే చర్చ నడుస్తోంది. తమ అవకాశాలకు ఎక్కడ గండి పడుతుందోనన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది.

ప్రధానంగా ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, విశాఖ జిల్లాలో జనసేనకు తెలుగుదేశం పార్టీ సీట్లు కేటాయించే అవకాశం ఉంది. అయితే జనసేన సైతం ఉమ్మడి 13 జిల్లాల్లో.. ప్రతిచోట ప్రాతినిధ్యం ఉండాలని కోరుతోంది. ఉభయగోదావరి జిల్లాల్లో సింహభాగం స్థానాలు ఆశిస్తోంది. విశాఖ తో పాటు గుంటూరు,కృష్ణ జిల్లాల్లో కాపులు అధికంగా ఉండే నియోజకవర్గాలను కోరుతోంది. దీంతో అక్కడ టికెట్ ఆశిస్తున్న ఆశావహులు, నాయకులు ఆందోళనతో ఉన్నారు. ఎక్కడ పొత్తులో భాగంగా తమ సీటు పోతుందన్న బెంగ వారిని వెంటాడుతోంది. మరోవైపు బిజెపి కూటమిలోకి వస్తే.. సీట్లు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా నగరాల్లో బిజెపి సీట్లు ఆశిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయవాడ, విశాఖ, గుంటూరు వంటి నగరాలతో పాటు ఉభయగోదావరి జిల్లాల్లో తాము బలంగా ఉన్నట్లు బిజెపి చెబుతోంది. ఒకవేళ అక్కడ సీట్లను బిజెపి కోరితే మాత్రం.. చాలామంది టీడీపీ నేతలు త్యాగాలు చేయాల్సి ఉంటుంది.

# ఎంపీ టికెట్ జేబులో ఉంది

## - ఢిల్లీకి వెళ్లాలా.. ఇక్కడే ఉండాలా..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 12: వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా సీట్ల కేటాయింపులో వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్ చేస్తున్న మార్పులు చాలామందికి మింగుడుపడటం లేదు.చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు నిరాకరించగా.. మరికొంతమంది ఎమ్మెల్యేలకు ఎంపీలుగా.. ఎంపీలకు ఎమ్మెల్యే సీట్లను ఇస్తున్నారు. ఈ మార్పులు చేర్పులు నచ్చకపోవడంతో కొందరు విముఖత ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కర్నూలు ఎంపీ టికెట్ ఖరారు చేసుకున్న ఏపీ మంత్రి, ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సంచలన ప్రకటన చేశారు.

ఒకరకంగా కర్నూలు ఎంపీగా పోటీ చేసేందుకు గుమ్మనూరు జయరాం విముఖత వ్యక్తం చేశారు. తన అనుచరులతో శుక్రవారం సమావేశమైన గుమ్మనూరు.. ఎంపీ టికెట్ తన కుడి జేబులో ఉందని.. మీరు ఢిల్లీ వెళ్లమంటే వెళ్తానని అన్నారు. లేదు ఇక్కడే ఉండాలంటే.. ఇక్కడే ఉంటానని అన్నారు. ఇంకా రెండు నెలల సమయం ఉంది.. కాబట్టి ఆలోచిస్తానని చెప్పారు. ఏదైనా సరే కార్యకర్తల అభీష్టం మేరకు నడుచుకుంటానని స్పష్టం చేశారు. అభ్యర్థులను ఖరారు చేసినంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. నామినేషన్ వేసిన తర్వాత సైతం బీఫారాలు మార్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. తనను ఎంపీగా వెళ్లమంటారా? అక్కడే ఉండమంటారా? అనేది తేల్చాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు ఆదేశిస్తే అనేక దారులు ఉన్నాయని.. వారి నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

# నంద్యాల సైబర్ క్రైమ్ పోలీస్ వారి హెచ్చరిక.

## -9346188819 ఈ నంబర్ తో కాల్ వచ్చిందా జాగ్రత. -ఏ పి వ్యాప్తంగా ఇప్పటికే 14 ఫిర్యాదులు.

## -నంద్యాల జిల్లాలో 05 ఫిర్యాదులు.- నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:

ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీలో రంగములో దూసుకుపోతున్న సంధర్భంలో దీన్ని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కావున ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మరియు సరియైన అవగాహన ను కలిగి ఉండాలి అని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రస్తుతం 9346188819 నంబర్ నుండి కాల్ చేస్తూ నేను ఏఎస్ఐ అశోక్ కుమార్ అని గాని ,అశోక్ రెడ్డి అని గాని ,మరి ఏ ఇతర పేరుతోనైనా పోలీసు డిపార్టుమెంట్ కు చెందిన వారిని గాని మరి ఇతర డిపార్టుమెంట్ కు చెందిన వారని గాని కాల్ చేసి మా బందువులు అని గాని,పోలీసు డిపార్ట్మెంట్ వారు హాస్పిటల్ లో ఉన్నారు కావున నావద్ద ఫోన్ పే లో డబ్బులు లేవు మీరు నా ఫోన్ పే కు డబ్బులు పంపిస్తే నేను ఒక గంటలో మా పోలీసు కానిస్టేబుల్ తో నగదు రూపంలో మీకు పంపిస్తాను అంటూ మాయ మాటలతో మోసం చేస్తాడు. మీకు తెలిసిన వారికి మాత్రమే ఫోన్ పే లో డబ్బులు పంపించండి గాని అపరిచిత (తెలియని) వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలో డబ్బులు పంపించకండి.పై తరహాలో ఆంధ్రప్రదేశ్ లో మొత్తంలో ఇప్పటివరకు 14 సైబర్ కేసులు ఆన్లైన్ పోర్టల్ నందు నమోదు కావడం జరిగింది.నంద్యాల జిల్లాలో 05 ప్రాంతాలలో అనగా డోన్,ఆత్మకూరు,చాగలమర్రి,గడివేముల,బనగానపల్లి మొదలగు ప్రాంతాలలో సైబర్ క్రైమ్ మోసాలు జరిగినవి.కావున నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి హెచ్చరించారు.

నంద్యాల జిల్లా ప్రజలు ఎవరైనా ఈ తరహా మోసాలకి గురి అయితే వెంటనే అప్రమత్తమై గోల్డెన్ హవర్స్ అయిన 24 గంటల లోపు ఫిర్యాదు చేసినట్లైతే బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయి.కావున మోసపోయిన వారు అధైర్య పడకుండా నేషనల్ సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.. లేదా నేషనల్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in/ ద్వారా సైబర్ క్రైమ్ గురించి ఫిర్యాదు చేయవచ్చును..లేదా నంద్యాల జిల్లా



పోలీసు కార్యాలయ ఆవరణలో సైబర్ క్రైమ్ ఆఫీస్ కు వచ్చి గాని 9154987034 నంబర్ ద్వారా సమాచారం తెలుసుకొని ఫిర్యాదు చేయవచ్చు. అనంతరం సైబర్ క్రైమ్ పోలీసులు ఈ ఫిర్యాదులపై విచారించి సకాలంలో బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తారని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైయస్సార్ నగర్ లో అభివృద్ధి పనులను ప్రారంబి ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని అతిపెద్ద కాలనీ అయిన వైయస్ నగర్ 38వ వార్డులో శుక్రవారం కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, కౌన్సిలర్ సావిత్రమ్మ ప్రారంభించారు. వార్డులో పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ నేటికి 5 కోట్ల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ నగర్ దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నదని, ఈ ప్రాంతంలో అత్యధికంగా నివసిస్తున్న పేద ప్రజల మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. నేడు 97 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఈ కాలనీలో ఇంకా పలు ప్రాంతాలలో సిసి రోడ్లు డ్రైన్ లు, కల్వర్టు ల నిర్మాణం అవసరమైందని



వాటిని కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. 40 లక్షలతో ఇప్పటికే టెండర్లను పూర్తి చేయడం జరిగిందని, ఆయా పనులను త్వరలో ప్రారంభిస్తా మన్నారు. ప్రధానంగా బుడగ జంగాల కాలనీలోని పిల్లలు బడికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నారని, తన దృష్టికి రావడం జరిగిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు మండల విద్యాశాఖ అధికారిని విషయం తెలియజేసి స్థానికంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు 20 సెంట్ల స్థలం కేటాయించి పాఠశాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతామన్నారు. 2024 ఎన్నికల్లో మంచి చేసిన




పేదల ప్రభుత్వానికి పట్టం కట్టాలని వైయస్సార్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వార్డుఇంచార్జ్ టీవీ రమణ, మరియు సీనియర్ నాయకులు నరసింహారావు, వార్డు కార్యకర్తలు అన్వర్ భాష, అంకాలయ్య,సోమశేఖర్, శివకృష్ణ, వెంకటస్వామి శెట్టి, తిరుపతయ్య, శేషయ్య, జాకీర్, రామకృష్ణారెడ్డి,ఖాదర్ బి,నాని,సాయిరాం, శంకరయ్య,టైలర్ నాగేంద్ర,హోటల్ సలాం, మోతి మౌలాలి, దర్గయ్య,శిరసాల సుంకయ్య, బైలిపాటి రమణ, మోతె బయన్న, సిరిసాల వెంకటేష్, మద్దిలేటి వార్డు వాలంటరీలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి లేని పారదర్శక పాలన సాగుతుంది.



## -ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 12:

గోస్పాడు మండలంలోని పసులపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, పాల్గొన్నారు. వారికి గ్రామ వైసిపి నాయకులు గజమాలతో స్వాగతం పలికారు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందించారు. సంక్షేమ పథకాలను, ప్రభుత్వ లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు.గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా గ్రామాలలో పర్యటించడంతో సందడి వాతావరణం నెలకొంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పసలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్థాయిలో సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. దీంతో పాటు ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. వాటిని పరిష్కించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి లేని పారదర్శక పాలన సాగుతోందని.. ప్రజలంతా జగనన్న పాలనపై అంతులేని నమ్మకాన్ని చూపిస్తున్నారన్నారు. ప్రతి గడపలో తనకు అందుతున్న ఆపూర్వ ఆదరణే దానికి సాక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ పిపి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు ఆర్తర్ సైమన్, సర్పంచ్ గడ్డం లలితమ్మ, ఎంపీటీసీ భక్తవత్సల రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు దామోదర్ రెడ్డి ,ప్రసాద్ యాదవ్, శేష్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పెద్ద వెంకటసుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, మేరుగ పుల్లయ్య, మేరుగ శివుడు, లింగేశ్వర రెడ్డి ,మరియు రెవిన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.



# శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించిన శిల్పా మహిళా బ్యాంక్ చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:

నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలో నూతనంగా శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో శిల్పా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను శిల్పా మహిళా బ్యాంక్ చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి ప్రారంభించారు. పేదింటి మహిళలు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పొంది భవిషత్తులో అర్థికంగా అభివృద్ధి సాధించాలని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ...నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు టైలరింగ్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మహిళలు పాల్గొన్నారు.

# పేదలకు సేవచేయడం దేవుడిచ్చిన వరం.

- నంద్యాల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.

-నూనెపల్లె హరిజనవాడలో పేదలకు చీరల పంపిణీ.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:

పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరమని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూనె పల్లె,హరిజన వాడలో పదకొండు వందల మందికి మహిళలకు చీరెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అన్నారు.వ్యాపారంలో సంపాదించిన డబ్బు కంటే సేవలోనే తృప్తి ఉందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా పేదవారికి సేవ చేస్తున్నానని అన్నారు.సంక్రాంతి పండుగకు మహిళలకు తనకు తోచిన విధంగా గోస్పా డు,నంద్యాల లోని నూనె పల్లె,హరిజన వాడ లో చీరెలు పంపిణీ చేశామన్నారు.పట్టణంలో మరిన్ని ప్రాంతాల్లో చీరెలు పంపిణీ చేస్తానని పేర్కొన్నారు.ప్రజలు ఊహించని విధంగా పలు సేవాకార్యక్రమాలు చేస్తానని అన్నారు.ప్రజలందరి ఆశీస్సులు కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజేపి నూనె పల్లె నాయకులు మద్దిలేటి,కృష్ణారెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు స్వాతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీ లక్ష్మి,బాలముని , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించిన శ్రీ గాయత్రి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు.

నారాయణ ఖేడ్)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక శ్రీ గాయత్రి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గులు మరియు గాలి పటాల పోటీలు నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థులు రంగు రంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణని నెలకొల్పరు అలాగే అబ్బాయిలు గాలి పటాలు ఎగురవేశారు ఈ కార్యక్రమని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ సిద్ద రెడ్డి మాట్లాడుతూ పండుగలు మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు ఈ రంగు రంగుల ముగ్గులు మన జీవితలొ రంగుల మయం కావాలి అని అన్నారు తదనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమాంలొ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణ లత, రవి విజయ్ పల్, జ్యోతి, వైశాలి, అర్చన పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

# స్థానిక నేతలనే అభ్యర్థులుగా ప్రకటిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది.

## -సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.




ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 12
వచ్చేసార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇరు పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక విషయంలో స్థానికుల ను మరిచి స్థానికేతర్లను దిగుమతి చేసుకోవడములో మతలబు ఏమిటో ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం స్థానిక నియోజకవర్గ నేతలకు ఉందని, నియోజవర్గ అభివృద్ధి దృష్ట్యా అలాంటి ఆలోచన విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సూచించారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సభ్యుల ఎన్నిక కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, రమేష్ బాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజా, మరియు రైతన్నల సంక్షేమము పాలకుల నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే అలగనూరు రిజర్వాయర్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని దీంతో పరివాహక ప్రాంతాల చెందిన పలు మండలాల రైతులు తమ పంటలు పండించుకోలేని స్థితిలో ఉన్న కరువు మండలాలుగా ప్రకటించి ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శ్రీశైలం నీటిమునక నిరుద్యోగులు ఉద్యోగాల కోసం కేసులు భరించి 98జిఓ అమలు కై ఉద్యమ బాటతో న్యాయం కై ఎదురు చుస్తున్నారని, కృష్ణా నది జలాలు ఈ ప్రాంతానికి అందనంత దూరం లో ఉండి బీడు భూములుగా నందికొట్కూరు ప్రాంతం ఉందని, జూపాడుబంగ్లాలో ఉన్నటువంటి తంగేడంచ ఫారం 1600 ఎకరాల ప్రభుత్వ భూములు అడవిని తలపిస్తున్నాయని అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలం చెందారన్నారు. నందికొట్కూరు నియోజవర్గం వర్గ పోరుతో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని కేవలం నియోజవర్గంలో ఎంపికయ్యాయే ఎమ్మెల్యేలు డమ్మీలుగా నిలిచిపోయే పరిస్థితి ఉండడం సిగ్గుచేటు అన్నారు. పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని, అభివృద్ధి చేకూరేలా తోడ్పాటును అందించే పరిస్థితి ఉండాలని ఆయన సూచించారు. సమస్యలపై అవగాహన కలిగిన స్థానికులకు అవకాశం ఇవ్వకుండా ఇతర జిల్లాల నుంచి పార్టీ అభ్యర్థులుగా దిగుమతి చేసుకోవాలన్న ఆలోచన చేయడం ఇది సబబు కాదని వారు హెచ్చరించారు. పార్టీ అధినాయకత్వాలు ఆలోచన చేయాలని అలాంటి వ్యక్తుల చేత నియోజవర్గ అభివృద్ధి ఎలా సాధ్యమంటూ వారు ప్రశ్నించారు. ఇప్పటికే నియోజవర్గంలో స్థానికేతర్లు పార్టీ అభ్యర్థులుగా ప్రకటిస్తున్నారన్న ప్రచారం కొనసాగుతుందని, ఆ క్రమంలోనే ఆ పార్టీలోనే పూర్తి వ్యతిరేకత కూడా పెరుగుతుందన్న ఆలోచన గమనించాలని కోరారు. నియోజవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేర్చే అభ్యర్థి కావాలి తప్ప స్వార్థ ప్రయోజనాలకు వచ్చే అభ్యర్థులు కాదని అలాంటి పరిస్థితి వస్తే సిపిఐ పార్టీ తమ వ్యక్తిని బరిలో నిలుపుతామని వారు హెచ్చరించారు. స్థానికేతర్లకు వ్యతిరేకంగా గద్దెదించేందుకు సిపిఐ వెనకాడ బోధన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శిగాఎం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక అనంతరం నిరంతరం విద్యార్థి యువజన విభాగాలలో ఉద్యమాలు చేసి పట్టణ ప్రజల సమస్యలపై అవగాహన కలిగిన విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాసులు ను సీపీఐ నందికొట్కూరు పట్టణ కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు జిల్లా కార్యదర్శి రంగనాయుడు వెల్లడించారు. శ్రీనివాస్లు ఎంపిక పట్ల సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు రజిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహా కార్యదర్శి మహానంది, సురేంద్ర, దినేష్ మరియు నూతన పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘపు నిధులు మంజూరు.

## -ఎంపీడీవో కె వి సుబ్రహ్మణ్యం.

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల, జనవరి12:



మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘంపు నిధుల మంజూరైనట్లు కెవి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల ఖాతాలకు జమ కావడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి యొక్క ఖాతాలకు క్రింద తెలిపిన విధం గా నిధులు బదలాయింపు చేయడమైనది తెలిపారు. బోయలకుంట్ల గ్రామ పంచాయతీకిరూ. 2,49,543 రూపాయలు మంజూరు కావడం జరిగింది అన్నారు. అదేవిధంగా రూ,2,31,929 ,గంగవరం రూ 1లక్ష 50 వేల 117, గోవింద పల్లె రూ. 5 లక్షల 48,374, గుంప్రమానుడిన్న రూ.2,లక్షల 55,981, గుండంపాడు రూ.1లక్ష 43,912, జీనే పల్లె రూ.1,06 ,793, కామినేని పల్లె రూ.1లక్ష 20,319, కోటపాడు రూ.1,87,411, మహాదేవపురంరూ.2 లక్షల 17,962 మోత్కల్లపల్లె రూ.92,359, సిరివెళ్ల రూ. 14 లక్షల 30,043 వనికిందిన్నె రూ,86 వేల224, వీరారెడ్డిపల్లె రూ.90 వేల 428, వెంకటాపురం రూ.1లక్ష 08 ,473, ఎర్రగుంట్ల రూ. 5లక్షల 47 వేల ,823.లు గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘంపు నిధులు మంజులైనట్లు ఎంపీడీవో కె.వి సుబ్రహ్మణ్యం తెలిపారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
శ్రీ స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణం నందలి వివేకానంద సెంటర్ నందు ఏర్పాటు చేయబడిన శ్రీ స్వామి వివేకానంద కాంస్య విగ్రహానికి మాలార్పణ కార్యక్రమం నిర్వహింపబడినది. ఈ కార్యక్రమానికి నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి, శాసనమండలి సభ్యులు ఇషాక్ భాష, శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు గంగిశెట్టి విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, బిజెపి రాష్ట్ర నాయకులు మేడ మురళీధర్ ప్రధాన భక్త ఉపాధ్యాయులు అన్నెం శ్రీనివాసన్ రెడ్డి, (సెట్కూరు)యువజన శాఖ నుండి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస సింగ్, కార్యాధ్యక్షులు వైద్యం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమర్నాథ్, చలం బాబు మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు బ్రహ్మానంపాల్గొన్నారు. మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినీ విద్యార్థులు యువకులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి వారు చెప్పిన మార్గంలో వెళ్లాలని మరియు ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్న గణేష్ కేంద్ర సమితి సభ్యులను కొనియాడారు.
యువజన శాఖ వారు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ఆయా కళాశాల యాజమాన్యానికి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి పుల్లయ్య ఆనంద్ రమణ మహేష్ వెంకట మోహన్ రోహిత్ దివ్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ప్రభుత్వంలో గ్రామాలలో అభివృద్ధి.. సంక్షేమం.

## - ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 12:
అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శిల్ప రవిరెడ్డిఅన్నారు. గోస్పడు మండలంలోని సాంబవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి పాల్గొన్నారు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను లబ్ధిదారులు అందజేసి సంక్షేమ ఫలాలపై ఆరా తీశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు గ్రామాలలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అన్నారు అలాగే సచివాలయాలు ఆరోగ్య కేంద్రాలు ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తరతకుండా ఏర్పాటు చేశామన్నారు గతంలో తెలుగుదేశం నాయకులు ప్రజలను మోసపు మాటలతో మాయ చేశారని వైఎస్ఆర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైయస్సార్ ప్రభుత్వానికి పట్టం కడతారని ప్రజలలో వైఎస్ఆర్ ప్రభుత్వం పై ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో జె సి ఎస్ కన్వీనర్ పిపి రాజశేఖర్ రెడ్డి, గోస్పాడు మండల అధ్యక్షుడు ఆర్థర్ సైమన్ ,ఎంపీటీసీ భారతి, సర్పంచ్ ఐజయ్య, గ్రామ వైసిపి నాయకులు శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీను, రాజన్న, జమాలయ్యా, పెద్ద పుల్లయ్య, మరియు రెవిన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

# బీసీల గొంతు కోస్తున్న జగన్.

## -బీసీలంతా ఐకమత్యంగా వైసీపీని తరిమి కొడదాం.

## -టిడిపి హయాంలోనే బీసీల సంక్షేమం. -టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి వర్గాలను కులాలను అణగదొక్కుతూ బీసీల గొంతు కోస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి కుర్చీ తుంచి దించడమే లక్ష్యంగా టిడిపి నాయకులు కార్యకర్తలు సంఘటితంగా పోరాటానికి సంబంధం కావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ విభాగం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి బీసీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి బోయ గోవింద నాయుడు, జిల్లా వాల్మీకి సాధికార సమితి అధ్యక్షుడు బోయ రామకృష్ణ, నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాశన్న, సాధికారిక ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సాధికారిక యువత అధ్యక్షుడు శీలం రమణ, కుర్ని సాలె సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం లతో కలిసి టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్, శ్రీరాములు మాట్లాడుతూ..
చంద్రబాబు సొంత కాళ్లపై నిలబెట్టే సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డి కాళ్లు విరిచి కట్టు కట్టాడు అని ఎద్దేవా చేశారు. రూ. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్టీఆర్, చంద్రన్న 34% రిజర్వేషన్లు అమలు చేస్తే జగన్ రెడ్డి 24%కి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని విమర్శించారు. టీడీపీ హయాంలో కార్పొరేషన్లు ఫెడరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ. 3700 కోట్లు రుణాలుగా ఇస్తే.. 56 కార్పొరేషన్లు పెట్టిన జగన్ రెడ్డి రూపాయి ఖర్చు చేయలేదని మరోసారి ఓట్ల కోసం బీసీలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు 5వేల మందికి విదేశీ విద్య, లక్షన్నర మందికి స్టడీ సర్కిల్స్ ద్వారా శిక్షణ, 2.13 లక్షల మందికిస్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశాడని అన్నారు. రాష్ట్రంలో 74 మంది బీసీల హత్య 800 మందిపై తప్పుడు కేసులు, 3వేల మందిపై దాడులకు పాల్పడిన వైసిపి సర్కార్ కు వచ్చే ఎన్నికల్లో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఏపీఐఐసీ, టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ సంస్థలకు ఛైర్మన్లుగా చంద్రన్న హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉంటే.. ఇప్పుడు అన్నింటినీ సొంత వారితో నింపుకున్న ఘనుడు జగన్ అని విమర్శించారు. బీసీ బాంధవుడు చంద్రబాబు అన్నారు. బిసి కులాలలో అట్టడుగున ఉన్న కులాలకు సైతం రాజకీయంగా చైతన్యం చేస్తూ రాజకీయ పదవులు కల్పించిన పార్టీ తెలుగుదేశంఅని అన్నారు. బీసీలు కు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన బీసీలకు మొండి చేయి చూపించి, అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగింది బీసీలు అనేకమంది అనేక పదవులు ఉన్నత స్థాయి పదవులు అనుభవించింది ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే దీనిని ప్రతి ఒక్క బీసీ కూడా గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యపరిచారని విమర్శించారు. పాదయాత్రలో బీసీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బీసీలను ఆర్థికంగా రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేసిన సైకో ముఖ్యమంత్రి జగన్ అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్లను బీసీలకు రక్షణ చట్టాలను బీసీ విద్యార్థులకు విదేశీ విద్య లాంటి అనేక కార్యక్రమాలను చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని వాటిని అమలు చేస్తారని, ప్రతి ఒక్క బీసీ కూడా రాబోయే ఎన్నికలలో ఈ వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి తెలుగుదేశం పార్టీనిగెలిపించుకుందాంఅని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయడం లక్ష్యంగా సంఘటితంగా ముందుకు సాగుదామని ఏ వి ఆర్ ప్రసాద్, శ్రీరాములు పేర్కొన్నారు



# టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి గెలుస్తా...ఏవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 12:

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి గెలుస్తానని టిడిపి సీనియర్ నాయకుడు ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల సిటీ కేబుల్ కార్యాలయంలో ఏ వి సుబ్బారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులు మీకు ఆళ్లగడ్డ టికెట్ ఇస్తే పోటీ చేస్తారా అనే ప్రశ్నకు సమాధానంగా ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆళ్లగడ్డ టికెట్ నాకు ఇస్తే పోటీచేసి గెలుస్తానని పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది బహిరంగ సభకు రాకపోవడాన్ని విలేకరులు ప్రశ్నించగా ఏవీ సుబ్బారెడ్డి స్పందిస్తూ అఖిల ప్రియ నన్ను మీటింగుకు రాకుండా అల్టిమేటమ్ జారీ చేస్తే తాను భయపడవలసిన అవసరం లేదని పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అదే విధంగా పరిశీలకులు ప్రభాకర్ చౌదరి లు తన నివాసానికి వచ్చి రిక్వెస్ట్ చేసుకున్నారని ఏదైనా అనుకోని సంఘటన జరిగితే జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు మరియు పార్టీకి విమర్శలు వచ్చే అవకాశం ఉందని పార్టీ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని సభలో పాల్గొనలేదని పేర్కొన్నారు . అదేవిధంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ నంద్యాల టికెట్ ఫారుక్ కు కేటాయించారని భూమా బ్రహ్మానందరెడ్డి కూడా టిడిపి తరఫున ప్రచారం చేస్తున్నాడని ఇరువురు ఏమి చేసినా పార్టీ కోసమే కదా అని పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది కార్యక్రమం విజయవంతం కావడానికి నంద్యాల జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలా కృషి ఫలితంగా సభ విజయవంతమైందని హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ గెలిచి సీఎంగా చంద్రబాబును చేయడమే లక్ష్యంగా పార్టీ కోసం కలిసికట్టుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో మతసామరస్యం దెబ్బతీయడానికి టిడిపి బిజెపి జనసేన పార్టీలకు



చెందిన బ్యానర్లు ఏర్పాటు చేయడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యానర్లు ఏర్పాటు చేసిన వారిపై విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికలలో టిడిపి గెలుస్తుందని చంద్రబాబు సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు

# హక్కులకై ఉద్యమిస్తే నోటీసులా?

## ప్రజాస్వామ్యంలో ఇదెక్కడి న్యాయం?

## ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న అంగన్వాడీలు....

## ఫోటో రైట్ అప్... మాట్లాడుతున్న అంగన్వాడీలు

చాగలమర్రి, జనవరి 12:

–అంగన్వాడీలు 31 రోజులుగా తమ హక్కుల కోసం ఉద్యమిస్తుం డగా షోకాజ్ నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేసి సమ్మెను విరమింప చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రజాస్వామ్యంలో ఇదెక్కడి న్యాయమని? అంగన్వాడీలు విమర్శించారు. దీక్షా శిబిరం ఎదుట శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంతవరకు కొనసాగిస్తామని, నోటీసులకు భయపడి తగ్గేది లేదని అంగన్వాడి కార్యకర్తలు ఖరాఖండిగా తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తలు దీక్షలో ఉండగా ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇవ్వడం, ఇంటి ఆవరణంలో నోటీసులు అంటించడం భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అంగన్వాడీలను బెదిరించే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో యస్మాను ఉపయోగించిన ప్రభుత్వాలు కూకటి వేళ్ళతో కూలిపోయాయన్నారు. పలుమార్లు చర్చలకు పిలిచి సమస్యలకు పరిష్కారం చూపకుండా చర్చలు విఫలం చేస్తుండడం మమ్ములను నిరాశకు గురి చేస్తుందన్నారు. 31 రోజులుగా మహిళలు దీక్షలు చేస్తుండగా కనికరించని ప్రభుత్వం కొంచెం కూడా వేతనాలు పెంచకుండా ఒట్టి చేతులతో విధుల్లోకి చేరాలని బలవంతపు నోటీసులు ఇవ్వడం బెదిరింపు చర్యలే అన్నారు. ఇదంతా చూస్తుంటే ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నామా? నియంతృత్వ పాలనలో ఉన్నామా? అనే సందిగ్ధంలో ఉన్నామన్నారు. మహిళల కంటనీరు మంచిది కాదని హెచ్చరించారు. ప్రధానమైన డిమాండ్లలో వేతన డిమాండును మంత్రుల కమిటీ పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ విన్నవించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సిఐటియు అనుబంధ సంస్థల అంగన్వాడి నా యకురాలు, కార్యకర్తలు అంగన్వాడి సహాయకులు, సిపిఎం నాయకుడు గుత్తి నరసింహుడు తదితరులు ఉన్నారు.



# చేర్యాలలో ఘనంగా స్వామివివేకానంద 161 జయంతి

చేర్యాల)

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం గవర్నమెంట్ దవాఖాన పక్కన స్వామి వివేకానంద విగ్రహానికి చేర్యాల ఎస్సై ఓడాటి దామోదర్ పూలమాలలు వేస్తూ స్వామి వివేకానంద 161 జయంతిని జరిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మనసున్న యువత ఈ దేశానికి కావాలని, “లేవండి ,మేల్కొనండి” గమ్యం చేరేవరకు ఎక్కడ నిలవకండి, అని చెబుతూ, యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని, అలా తీసుకోవడం ఈ తరం యువతకు ఇది ఒక అదృష్టమని యువతకు చెప్పారు. ఈ కార్యక్రమం దేశపతి రామచంద్ర మూర్తి, మర్మాముల రామన్న, దేశపతి శంకర్ శర్మ ఆధ్వర్యంలో జరుగగా వారు మాట్లాడుతూ...హిందుత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు మన వేదాంతాన్ని, యోగా, తత్వశాస్త్రాలను ప్రచారం చేసిన మహాయోగి,దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతలో స్ఫూర్తిని నింపే సందేశాన్ని ఇచ్చారని,అత్యంత ప్రాచీన సాంస్కృతిక ఆధ్యాత్మిక వైభవం ఉన్న భారత దేశం “విశ్వగురువు”అని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడే స్వామి వివేకానంద అని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం చేర్యాల ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభిరామ్ జ్యువెలరీ రమేష్ ,తుమ్మలపల్లి గణేష్ ,మెడికల్ షాప్ వంశీ , దొమ్మాట శ్రీను,ఉపేందర్ రావు, రాజేశం సార్ పాల్గొన్నారు. అలాగే అదే వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రం లోని పిల్లలకు అంగన్వాడి కేంద్రం టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో పిల్లలను వివేకానంద విగ్రహం వద్దకు తీసుకువచ్చి తుమ్మలపల్లి గణేష్, అనుష లు తమ సొంత ఖర్చుతో పిల్లలకు పండ్లు మరియు పలకలను పంపిణీ చేశారు.

# ప్రకృతిని కాపాడుకోవడమే నిజమైన దేశభక్తి

– సహజ వనరులను భావితరాలకు సుసంపన్నంగా అందజేయాలి – ప్రకృతితో ముడిపడిన పండగ సంక్రాంతి

–పదిమందితో పంచుకోవటమే భారతీయ సంస్కృతి –భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు

–విజయవాడ స్వర్ణ భారత్ ట్రస్ట్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

–కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి హాజరు

విజయవాడ: ప్రకృతిని కాపాడుకోవటమే నిజమైన దేశభక్తి అని భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. ప్రకృతిని ప్రేమించటం, ప్రకృతితో కలిసి జీవించటమే మన సంస్కృతి అని స్పష్టం చేశారు. మకర సంక్రాంతి పర్వదినం సమీపిస్తున్న వేళ శుక్రవారం ఆత్కూర్ లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్ లో సంప్రదాయ బద్ధ సంక్రాంతి సంబరాలను శ్రీ వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఆత్మీయులు, సన్నిహితులు, మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి సంబరాలలో పాల్గొన్నారు.

అంతకుముందు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానంద ఈ దేశ యువతలో నింపిన స్ఫూర్తి గురించి వివరించారు.

ఈ సందర్భంగా శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ప్రకృతి వనరులను భావితరాలకు సుసంపన్నంగా అందించాల్సిన అవసరం ఉందని, ఇదే నిజమైన దేశభక్తి అని చెప్పారు.

తెలుగువారి పెద్ద పండగ అయిన సంక్రాంతి ప్రకృతితో మమేకమైన పెద్ద వేడుక అని చెప్పారు. మానవాళి జీవితంలో పశు పక్ష్యాదుల సహకారం వెలకట్టలేనిదని, అందుకే భారతీయ సంస్కృతిలో సంక్రాంతి మరునాడు వచ్చే కనుమ రోజున పశువులను పూజించి, గౌరవించి పండుగ చేస్తారని, ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ ఇలా పశువులను గౌరవించే సంస్కృతి లేదని చెప్పారు. పశుసంపదే దేశ సంపద అని మహాత్మా గాంధీ స్పష్టం చేసిన సంగతిని శ్రీ వెంకయ్య నాయుడు గుర్తు చేశారు.

తాను రైతు బిడ్డనని, పల్లెలన్నా, గ్రామీణ సంస్కృతి అన్నా, రైతులన్నా ఎంతో ఇష్టమన్నారు.

స్నేహితులు, బంధువులు, ఆత్మీయులతో ఇలా కలిసి పండుగలు జరుపుకోవాలని అన్నారు.

ప్రకృతికి అనుగుణంగా మన జీవనశైలి ఉండాలని చెప్పారు. “పుట్టినరోజు కావచ్చు, వివాహాలు కావచ్చు, ఇతర సందర్భాలు ఏవైనా కావచ్చు.... ఒక్క మొక్క నాటండి. దానికి నీళ్ళు పోసి పెంచండి. నేను చెప్పిన మాటల్లోని అంతరార్థం ఏమిటో మొక్క పెరిగాక మీకే తెలుస్తుంది.” అని చెప్పారు.

ప్రత్యక్ష భగవానుడు సూర్యుడని, సూర్యుడి వల్లే మన జీవన చక్రం నడుస్తోందని చెబుతూ, సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి సూర్యాస్తమయాన్ని కల్లా పనులు ముగించుకొని త్వరగా నిద్రపోవాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎక్కువగా మేల్కొని ఫోన్లు చూసే అలవాటును పిల్లలతో మాన్పించాలని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని ఎంతో ముఖ్యమైనదిగా గుర్తించాలని, లేదంటే వారి మానసిక సామర్థ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

భారతీయ సంస్కృతిని, మాతృభాషను పరిరక్షించుకోవాలని సూచించారు. కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరును, గురువును,దేశాన్ని ఎట్టి పరిస్థితులలోనూ సదా గౌరవిస్తూ ఉండాలని చెప్పారు.

మనకున్న దానిని పదిమందితో పంచుకోవడమే సంస్కృతి అని చెబుతూ చక్కటి ఉపమానాన్ని పేర్కొన్నారు. మన వద్ద ఉన్న రొట్టెను మనమే తింటే అది ప్రకృతి అని, ఇతరుల వద్ద ఉన్న దానిని లాక్కొని తింటే అది వికృతి అని, మన వద్ద ఉన్న రొట్టెను ఇతరులతో పంచుకుని తింటే అదే సంస్కృతి అని వివరించారు. రైతులు తమకు ఉన్న దానిని ఇతరులతో చక్కగా పంచుకుంటారని చెబుతూ “ఇదంతా మన సంస్కృతిలో భాగమే. అందుకే సంక్రాంతి అంటే రైతుల పండుగ. ఈ పండుగ వస్తే మా తాతగారు నాకు గుర్తుకు వస్తారు. వారు ప్రతి సంక్రాంతికి చేసే కార్యక్రమాలే, నాకు భారతీయ సంస్కృతి పట్ల చిన్నతనంలోనే అవగాహన పెంచాయి. అందుకే ఉన్నంతలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగలను నిర్వహించుకోమని ప్రోత్సహిస్తూ ఉంటాను.

పండుగ అంటే కొత్తబట్టలు, పిండి వంటలే కాదు, మన సంస్కృతి సంప్రదాయాలు. మన ఆచార వ్యవహారాలు. మన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలి, పెద్దలకు గౌరవాన్ని ఇవ్వాలి. సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందాలి.” అని చెప్పారు.

అంతకుముందు శుక్రవారం ఉదయం మకర సంక్రాంతి సంబరాలు గంగిరెద్దుల ఆటలతో సంప్రదాయ సిద్ధంగా, ఘనంగా ప్రారంభమయ్యాయి. గొబ్బెమ్మలు కొలువుతీరిన అందమైన రంగవల్లులు, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల సంకీర్తనలు, సంప్రదాయ సంగీత విభావరులతో అందమైన పల్లె వాతావరణం కళ్ళముందు సాక్షాత్కరించింది. ఆడిటోరియంలో వేదిక ముందు సిరి ధాన్యాలతో తీర్చిదిద్దిన రంగవల్లిక ఎంతో




ఆకట్టుకోవడంతోపాటు ధాన్యాల ప్రాధాన్యాన్ని తెలియజెప్పింది. వేదిక అలంకరణ పల్లె లోగిలిని తలపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం గాయకులు శ్రీ వేదవ్యాస ఆనంద భట్టర్ గారు ఆలపించిన అన్నమయ సంకీర్తనలు ఆధ్యాత్మిక తన్మయత్వంలోకి తీసుకువెళ్లాయి. శ్రీ అన్నమాచార్యుల వారి సాహిత్యంలోని విశిష్టతను వారు వివరిస్తూ అద్భుతంగా కీర్తనలను ఆలపించారు. సంక్రాంతి పర్వదినం విశిష్టతను వివరిస్తూ శ్రీ గరికపాటి నరసింహారావు గారు చేసిన ప్రవచనం నేటి తరానికి మార్గదర్శనంగా ఉంది. హిందూ సంస్కృతి ఔన్నత్యాన్ని, తెలుగు సంస్కృతి గొప్పతనాన్ని వారు చక్కగా వివరించారు. ప్రముఖ గాయకురాలు శ్రీమతి ఎస్పీ శైలజ గారి సినీ సంగీత విభావరి ఎంతో అలరించింది. వారి గాన మాధుర్యంతో శ్రోతలను కట్టిపడేశారు.

మొత్తం మీద ఈ సంక్రాంతి సంబరాలు అతిథులకు మధుర జ్ఞాపకాన్ని మిగిల్చాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ,తీపి వంటకాలు, షడ్రసోపేతమైన విందుతో కూడిన ఆతిథ్యం వారికి ఎంతో సంతృప్తిని మిగిల్చింది. ఈ సంబరాలకు కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు ఆత్మీయ అతిథిగా, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ పూర్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కామినేని శ్రీనివాస్ గారు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు స్వర్ణ భారత్ ట్రస్ట్ సభ్యురాలు శ్రీమతి దీపా వెంకట్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీ రామ మందిరాన్ని ప్రారంభిస్తున్న శుభ సందర్భాన్ని ప్రస్తావిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అందుకు నాందిగా స్వర్ణభారత ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీరామ కళ్యాణం తదితర పుణ్య క్రతువులను గురించి వివరించారు. అయోధ్య కేసును గెలిపించిన ప్రముఖ న్యాయ కోవిదుడు శ్రీ పరాశరన్ గారిని గౌరవిస్తూ వారికి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు విశిష్ట పురస్కారాన్ని వారి ఇంటికి వెళ్లి సగౌరవంగా ప్రధానం చేసిన సంగతిని సభికుల కరతాళ ధ్వనుల మధ్య తెలియజేశారు. ఇదే పురస్కారాన్ని అంతకముందు భారత హరిత విప్లవ పితామహుడు, రైతు బాంధవుడు ప్రొఫెసర్ శ్రీ ఎంఎస్ స్వామినాథన్ కు ప్రధానం చేసిన సంగతిని చెప్పారు.